సీఎం జగన్‌తోనే రాష్ట్రం మరింత అభివృద్ధి


వల్లూరు : ప్రచారంలో పాల్గొన్న పీ.రవీంద్రనాథరెడ్డి, మల్లికార్జునరెడ్డి, రాజోలు వీరారెడ్డి


జమ్మలమడుగులో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

వల్లూరు : జగనన్న మళ్లీ సీఎం అయితేనే రాష్ట్రంలో సంక్షేమంతో పాటు మరింత అభివృద్ధి చెందుతుందని కమలాపురం ఎమ్మెల్యే పీ రవీంద్రనాథరెడ్డి, ఏపీఎస్ ఆర్టీసీ రాష్ట్ర చైర్మన్ అబ్బిరెడ్డి మల్లికార్జునరెడ్డి ఓటర్లను కోరారు. మండలంలోని లేబాక గ్రామ పంచాయతీ పరిధిలోని పెద్ద లేబాక, చిన్నలేబాక, బక్కిరెడ్డిపల్లె, చిన్న నాగిరెడ్డిపల్లె, రాగిమాకులపల్లె, తప్పెట్ల గ్రామ పంచాయతీ పరిధిలోని టీ కొత్తపల్లె గ్రామాల్లో మండల కన్వీనర్ అబ్బిరెడ్డి వీరారెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర పరిశ్రమల సలహాదారులు రాజోలు వీరారెడ్డితో కలిసి శనివారం వారు ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ప్రతి గ్రామంలో ప్రజలు పూలతో ఘనంగా స్వాగతం పలికారు. ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేసి వైఎస్ఆర్‌సీపీ కడప పార్లమెంట్ అభ్యర్థి వైఎస్ అవినాష్‌రెడ్డి, కమలాపురం అసెంబ్లీ అభ్యర్థి పీ రవీంద్రనాథరెడ్డిలను గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. గతంలో అనేక మోసపూరిత హామీలతో అధికారం చేపట్టిన టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు బీజేపీ, జనసేనతో కలిసి మళ్లీ అనేక అబద్ధపు హామీలతో ప్రజలను మోసగించడానికి వస్తున్నాడని, వారి మాటలు నమ్మొద్దని తెలిపారు. వైఎస్ఆర్‌సీపీ మండల కన్వీనర్ అబ్బిరెడ్డి వీరారెడ్డి, పార్టీ నేతలు చల్లా రాజారెడ్డి, సుబ్బారెడ్డి, వెంకటసుబ్బారెడ్డి, చంద్రారెడ్డి, వాసుదేవరెడ్డి, విశ్వనాథరెడ్డి, నాగేశ్వరరెడ్డి, రామకృష్ణారెడ్డి, రామాంజనేయరెడ్డి, చిట్టిబాబు, ఆది చిన్నివేమయ్య, ఐ.రాజారెడ్డి, ముకుందారెడ్డి, శ్రీనివాసులురెడ్డి, తులసిరెడ్డి, శివారెడ్డి, బాబు, మోహన్‌రెడ్డి, మధు సూదన్‌రెడ్డి, యల్లారెడ్డి, కృష్ణారెడ్డి, గంగయ్య పాల్గొన్నారు.

చింతకొమ్మదిన్నెలో..

చింతకొమ్మదిన్నె : కడప నగర పరిధిలోని 45వ డివిజన్ ఊటుకూరు గ్రామంలో శనివారం కమలాపురం ఎమ్మెల్యే పి రవీంద్రనాథ్‌రెడ్డి, సికేదిన్నె జడ్పీటీసీ పి.నరేన్ రామాంజులురెడ్డి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డిని, కమలాపురం ఎమ్మెల్యే పి.రవీంద్రనాథరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ బండి నిత్యానందరెడ్డి, మండల కన్వీనర్ గూడ ప్రభాకర్‌రెడ్డి, 45వ డివిజన్ కార్పొరేటర్ గుత్తిరెడ్డి శ్రీనివాసులురెడ్డి, 17వ డివిజన్ కార్పొరేటర్ గుత్తిరెడ్డి చంద్రహాసరెడ్డి, 16వ డివిజన్ ఇంచార్జి నాగిరెడ్డి ప్రసాద్‌రెడ్డి, ఏపీ ఈడిగ కార్పొరేషన్ డైరెక్టర్ కృష్ణయ్య, మండల ఉపాధ్యక్షుడు గజ్జల సుధాకర్‌రెడ్డి, చీమల శివరామీరెడ్డి, కర్నాటి సత్యనారాయణరెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

పులివెందులలో..

పులివెందుల టౌన్ : మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ రుక్మిణీ, సివిల్‌సప్లయ్ రాష్ట్ర డైరెక్టర్ హాల్ గంగాధరరెడ్డిలతో కలిసి శ్రీకృష్ణదేవరాయనగర్, గాడిచర్ల వీధి, రీడింగ్ రూం స్ట్రీట్, అమ్మవారిశాల, బ్రాహ్మణవీధి, హరివిలాస్ వీధి, వెలమవారిపల్లె, తదితర ప్రాంతాల్లో ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అసెంబ్లీకి పోటీ చేస్తున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి, పార్లమెంటుకు పోటీచేస్తున్న వైఎస్ అవినాష్‌రెడ్డిని ఫ్యాన్ గుర్తుకు వేసి, వేయించి భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ హాఫీజ్, జేసీఎస్ ఇన్‌చార్జులు పార్నపల్లి కిశోర్, చంద్రమౌళి, కోఆప్షన్ చంద్రమౌళి, రంగనాథ, అంకాలమ్మ ఆలయ చైర్మన్‌లు సుధీకర్‌రెడ్డి, నాగేంద్రప్రసాద్, కౌన్సిలర్లు గాజుల శైలజ, పుష్పావతి, రంగనాయకులు, కోడి రమణ, రాజశేఖర్, వైఎస్సార్‌సీపీ జిల్లా మహిళా విభాగం నాయకురాలు రాజేశ్వరి, షరాబు స్వర్ణకారుల సంఘం నాయకులు రామ్మోహన్, రాము, కేవీ ప్రసాద్, నవీన్, సుబ్బయ్య, పట్టాభిరామయ్య, వైఎస్సార్‌సీపీ నాయకులు రమేష్‌నాయుడు, శేఖర్‌నాయుడు, ఐటీఐ సాయి, జయప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

జమ్మలమడుగులో..

జమ్మలమడుగు : మండల పరిధిలోని పి.బొమ్మెపల్లి, పట్టణంలోని 9వ వార్డులో ఎమ్మెల్యే డాక్టర్ మూలె సుధీర్‌రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వచ్చే ఎన్నికల్లో ప్రజలు వైఎస్సార్‌సీపీని మరోసారి గెలిపించాలని ఆయన ప్రజలను అభ్యర్థించారు. 2014లో చంద్రబాబునాయుడు 600 హామీలు ఇచ్చి ఒక్కటి కూడా అమలు చేయలేదన్నారు. నియోజకవర్గంలో అత్యధికంగా ఉన్న చేనేత కార్మికులకు ఏడాదికి రూ. 24 వేలు వైఎస్సార్ నేతన్ననేస్తంతోపాటు, 50 సంవత్సరాలు నిండిన చేనేత కార్మికులకు పెన్షన్‌కూడా ఇచ్చామన్నారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి సీఎం చేసుకుందామని ఆయన ప్రజలను కోరారు. ప్రతాపరెడ్డి, వేణు, డాక్టర్ ఆగస్టీన్ రాజు, రఘురామయ్య, కోఆప్షన్ సభ్యుడు లక్ష్మయ్య, హృషికేశవరెడ్డి, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

జమ్మలమడుగు రూరల్..

జమ్మలమడుగు రూరల్ (మైలవరం) : మండలంలోని కొత్తపల్లె గ్రామంలో మైలవరం మండల ఎంపీపీ చేరెడ్డి సావిత్రి మండల నాయకులతో కలిసి ప్రచారం నిర్వహించారు. ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ మూలే సుధీర్‌రెడ్డిని గెలిపించాలని ఆమె ప్రజలను కోరారు.

వేంపల్లెలో..

వేంపల్లె : శాసనమండలి మాజీ డిప్యూటీ చైర్మన్ సతీష్‌కుమార్‌రెడ్డి, జడ్పీటీసీ సభ్యులు రవికుమార్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు యువరాజ్‌రెడ్డిలు మండలంలోని వీరన్నగట్టుపల్లె, ఇడుపులపాయ గ్రామాల్లో స్థానిక నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అనంతరం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో జరిగిన సంక్షేమం, అభివృద్ధికి సంబంధించిన కరపత్రాలను ప్రజలకు అందించారు. వైఎస్సార్‌సీపీ అసెంబ్లీ అభ్యర్థి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, కడప పార్లమెంట్ అభ్యర్థి వైఎస్ అవినాష్‌రెడ్డిలకు రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుకు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా కమల్‌బాషా టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలోకి చేరారు. వారికి పార్టీ కండువా వేసి ఆహ్వానించారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ చంద్రఓబుల్‌రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ శ్రీనివాసులు, ఎంపీపీ లక్ష్మిగాయత్రి, వైఎస్సార్‌సీపీ నాయకులు చలపతి, కృష్ణతేజ, శంకరయ్య, మహేశ్, గోపీ, శ్రావణ్, పుల్లయ్య, దర్బార్, చాను, హుస్సేన్‌పీరా, బాబా, అజీమ్, అంజి, గంగరాజు, తదితర నాయకులు పాల్గొన్నారు.

తొండూరులో..

తొండూరు : మండలంలోని భద్రంపల్లె, బి.కొత్తపల్లె గ్రామాల్లో మండల వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జ్ వైఎస్ మధురెడ్డి, ఆయన కుమారుడు అభినయ్‌రెడ్డి, మండల అధ్యక్షుడు రవీంద్రారెడ్డి, భద్రంపల్లె వైఎస్సార్‌సీపీ నాయకులు వెంకటరామిరెడ్డిలు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. వచ్చే ఎన్నికల్లో అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేసి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, వైఎస్ అవినాష్‌రెడ్డిలను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను వారు కోరారు. భద్రంపల్లె వైఎస్సార్‌సీపీ నాయకులు రజనీకాంత్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, మహేశ్‌రెడ్డి, రమణారెడ్డి, వెంకటేశు, చంటి, రాష్ట్ర డైరెక్టర్లు సురేష్‌రెడ్డి, శివశంకర్‌రెడ్డి, మండల పరిశీలకులు రామమునిరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు శశికాంత్‌రెడ్డి, తాలూకా కార్యదర్శి దశరథరామిరెడ్డి, జనార్దన్‌రెడ్డి, రాఘవరెడ్డి, బంగారు మునెయ్య, విష్ణువర్ధన్‌రెడ్డి, లక్ష్మిరెడ్డి, గంగిరెడ్డి, నాగేశ్వరరెడ్డి, బాలగంగిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

లింగాలలో..

లింగాల : మండలంలోని తాతిరెడ్డిపల్లెలో శనివారం వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి వైఎస్ అభిషేక్‌రెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అనంతరం పార్నపల్లె-పులివెందుల ప్రధాన రహదారి వద్దనున్న తాతిరెడ్డిపల్లె క్రాస్ రోడ్డు నుంచి 7కిలో మీటర్లు సుమారు 100 బైకులతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆయన తాతిరెడ్డిపల్లె గ్రామంలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ లింగాల మండలంలో ప్రతీ ఊరు, ప్రతి ఇంటా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నామని, ప్రజల నుంచి అపూర్వ ఆదరణ లభిస్తోందన్నారు. ప్రభుత్వ పథకాలు అర్హులందరికి అందుతున్నాయని ప్రజలే చెబుతున్నారన్నారు. మండల కన్వీనర్ పీవీ సుబ్బారెడ్డి, యూత్ కన్వీనర్ మనోహర్‌రెడ్డి, మండల వ్యవసాయ సలహామండలి చైర్మన్ కర్నా రమేష్‌కుమార్‌రెడ్డి, మండల వైఎస్సార్‌సీపీ నాయకు లు బాబురెడ్డి, మల్లికార్జునరెడ్డి, సారెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, జగన్‌మోహన్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ నాగేంద్రనాథరెడ్డి, మండల యూత్ కన్వీనర్ మనోహర్‌రెడ్డి, చిన్నకుడాల సింగిల్‌విండో అధ్యక్షుడు రామాంజులరెడ్డి, జడ్పీ టీసీ ఎర్రావుల పుష్ప, తాతిరెడ్డిపల్లె సర్పంచు మల్లికే శ్వరరెడ్డి, శ్రీనివాసరెడ్డి, గంగారాం, బ్రహ్మానందరెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

కమలాపురంలో..

కమలాపురం : మండలంలోని కొండాయపల్లె, దళితవాడ, జంగంపల్లె గ్రామాల్లో వారు సర్పంచ్ భవాణి, ఎంపీపీ గండి భారతిలతో కలిసి ఇంటింటికి తిరిగి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని ప్రచారం నిర్వహించారు. ఎన్నికల్లో ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులుగా పోటీ చేస్తున్న వైఎస్ అవినాష్‌రెడ్డి, రవీంద్రనాథ్‌రెడ్డిల ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో వారిని గెలిపించాలని ఆమె కోరారు. వైఎస్సార్ సీపీ నాయకులు సంబటూరు ప్రసాద్‌రెడ్డి, ఉత్తమారెడ్డి, రాజుపాళెం సుబ్బారెడ్డి, సుమిత్రా రాజశేఖర్‌రెడ్డి, మైసూరారెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి, పుత్తా మధు, మహేశ్వర్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, బాలయ్య, కృష్ణయ్య, నారాయణ, నరసింహులు, సుధాకర్, ఎస్‌సీ పుల్లారెడ్డి, సాదిక్, శ్రీనివాసరెడ్డి, నిఖిల్‌రెడ్డి, కృష్ణారెడ్డి, సత్యంరెడ్డి, షావలి, జిలానీబాషా, సురేష్, విజయేంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సింహాద్రిపురంలో..

సింహాద్రిపురం : మండలంలోని అంకాలమ్మగూడూరు గ్రామంలో వైఎస్సార్‌సీపీ ఎన్నికల పరిశీలకుడు గండ్లూరి వీరశివారెడ్డి వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డితో కలిసి ప్రచారం నిర్వహించారు. వచ్చే ఎన్నికల్లో మీ అమూల్యమైన రెండు ఓట్లు వైఎస్సార్‌సీపీ ఫ్యాన్ గుర్తుకు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలన్నారు. అలాగే కసనూరు గ్రామానికి చెందిన శ్రీనివాసరెడ్డి సీఎంగా జగన్‌మోహన్‌రెడ్డి, ఎంపీగా వైఎస్ అవినాష్‌రెడ్డిలు ఘన విజయం సాధించాలని 108 టెంకాయలను అమ్మవారికి సమర్పించారు. వైఎస్సార్‌సీపీ నాయకులు రామ్మోహన్‌రెడ్డి, కిషోర్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి, శివప్రసాద్‌రెడ్డి, బ్రహ్మానందరెడ్డి, అశోక్‌రెడ్డి, చల్ల మహేశ్వర్‌రెడ్డి, వంశీధర్‌రెడ్డి, ఆనంద్‌రెడ్డి, విశ్వనాథరెడ్డి, బాబురెడ్డి, చల్ల సోమశేఖర్‌రెడ్డి, శివనర్సారెడ్డి, ధృవకుమార్‌రెడ్డి, నవభారత్‌రెడ్డి, సోమ కొండారెడ్డి, సోమిరెడ్డి, ఉత్తమరెడ్డి, రవీంద్రనాథ్‌రెడ్డి, చిన్నశేఖర్‌రెడ్డి, రాయుడు, శివ, హరి, శ్రీనివాస్‌రెడ్డి, శశిధర్‌రెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

వేములలో..

వేముల : రాష్ట్రాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి సీఎం చేసుకుందామని ప్రముఖ వైద్యులు డాక్టర్ ఈసీ దినేష్‌రెడ్డి తెలిపారు. మండలంలోని ఎద్దులయేని, సిద్ధంరెడ్డిపల్లె గ్రామంలో శనివారం వైఎస్సార్‌సీపీ మండల ఇన్‌చార్జి నాగెళ్ల సాంబశివారెడ్డి, జడ్పీటీసీ వెంకటబయపురెడ్డి, మండల పరిశీలకులు లింగాల రామలింగారెడ్డి, పీసీబీ డైరెక్టర్ మరక శివకష్ణారెడ్డిలతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎన్నికల్లో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, వైఎస్ అవినాష్‌రెడ్డిలను ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు వెంకటనారాయణ, రామచంద్రారెడ్డి, విజయభాస్కర్‌రెడ్డి, వెంకటరామిరెడ్డి, వెంకటశేఖర్, హరినాథరెడ్డి, హేమాద్రిరెడ్డి, బొగ్గటి దానం, తదితరులు పాల్గొన్నారు.

ఎర్రగుంట్లలో..

ఎర్రగుంట్ల : మండలంలోని నిడుజివ్వి గ్రామంలో మున్సిపల్ చైర్మన్ ఎం.హర్షవర్ధన్‌రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, ఎమ్మెల్యే ఎం.సుధీర్‌రెడ్డిలను గెలిపించాలని కోరారు. పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

పెండ్లిమర్రిలో..

పెండ్లిమర్రి : మండలంలోని ఉలవలపల్లె, ఏరాసుపల్లె, కారపురెడ్డిపల్లె గ్రామాల్లో ఎమ్మెల్సీ రమేష్ యాదవ్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. త్వరలో జరిగే ఎన్నికల్లో ఫ్యాను గుర్తుకు ఓటు వేసి కడప పార్లమెంట్ అభ్యర్థి వైఎస్ అవినాష్‌రెడ్డి, కమలాపురం శాసనసభ అభ్యర్థి పి.రవీంద్రనాథ్‌రెడ్డిలను అత్యంత మెజార్టీతో గెలిపించాలని కోరారు. జెడ్పీ వైస్ చైర్మన్ బాలయ్య యాదవ్, బీసీ నాయకులు కొప్పుల శివ యాదవ్, నాగయ్య యాదవ్, ఎంపీటీసీ ఈశ్వరయ్య, మాజీ జెడ్పీటీసీ భాస్కర్, మాజీ సర్పంచ్ రాజారెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, శివ, నారాయణ పాల్గొన్నారు.

వీరపునాయునిపల్లెలో..

వీరపునాయునిపల్లె : మండలంలోని పాయసంపల్లె, ఉరుటూరు, గంగిరెడ్డిపల్లె, కీర్తిపల్లె, వీరపునాయునిపల్లె గ్రామాల్లోని ఎస్సీ కాలనీల్లో రాష్ట్ర ఎస్సీ సెల్ జనరల్ సెక్రటరీ కొత్రపాటి శరత్‌బాబు ప్రచారం నిర్వహించారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి అందుతున్న ప్రజాదరణను చూసి ఓర్వలేక టీడీపీ శ్రేణులు కుట్రలు పన్నుతున్నారన్నారు. ఎస్సీ నాయకులు దేవదానమ్, సుధీర్, ప్రవీణ్, నాగేష్, చంద్ర పాల్గొన్నారు.


పులివెందులలో ఓట్లు అభ్యర్థిస్తున్న వైఎస్ మనోహర్‌రెడ్డి, తదితరులు


వేంపల్లె : ఓటర్లను ఓట్లు అభ్యర్థిస్తున్న సతీష్‌కుమార్‌రెడ్డి, రవికుమార్‌రెడ్డి, తదితరులు


పెండ్లిమర్రి : ఉలవలపల్లెలో ఎన్నికల ప్రచారం చేస్తున్న ఎమ్మెల్సీ రమేష్ యాదవ్


తొండూరు : ఓటర్లను ఓట్లు అభ్యర్థిస్తున్న వైఎస్ మధురెడ్డి, వైఎస్ అభినయ్‌రెడ్డి, తదితరులు


లింగాల : తాతిరెడ్డిపల్లెలో ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్ అభిషేక్‌రెడ్డి


కమలాపురం : కొండాయపల్లెలో ప్రచారం చేస్తున్న డాక్టర్ రమ్యతారెడ్డి


సింహాద్రిపురం : ఓట్లు అభ్యర్థిస్తున్న గండ్లూరి వీరశివారెడ్డి, తదితరులు


వేముల : సిద్ధంరెడ్డిపల్లెలో ఓట్లు అభ్యర్థిస్తున్న ఈసీ దినేష్‌రెడ్డి, మండల ఇన్‌చార్జి సాంబశివారెడ్డి


వీరపునాయునిపల్లె ఎస్సీ కాలనీలో ప్రచారం నిర్వహిస్తున్న ఎస్సీ సెల్ జనరల్ సెక్రటరీ శరత్‌బాబు


ఎర్రగుంట్ల : నిడుజివ్విలో ప్రచారం నిర్వహిస్తున్న మున్సిపల్ చైర్మన్ ఎం.హర్షవర్ధన్‌రెడ్డి

టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలోకి వలసలు


రోటరీపురం వాసులను పార్టీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానిస్తున్న సతీష్‌కుమార్‌రెడ్డి, వైఎస్ మనోహర్‌రెడ్డి


ఇస్లాంపురం వాసులను పార్టీ పార్టీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానిస్తున్న సతీష్‌కుమార్‌రెడ్డి, వైఎస్ మనోహర్‌రెడ్డి

పులివెందుల టౌన్ : పట్టణంలోని ఇస్లాంపురంలో నివాసముంటున్న చోటు, బుడిగి మాబుపీరా, జిలాన్, మాబు బాషా, ఇబ్రహీం, బాబావల్లి, తరుణ్, హబీబుల్లా, ఉదయ్‌కుమార్, బికారి, గణేష్, సాయి, లతీఫ్, శరత్, రాజేష్, జాకీర్, షాకీర్, పలుకుటుంబాలు టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీ తీర్థం పుచ్చుకున్నారు. అలాగే రోటరీపురంకు చెందిన సాకె నరేష్‌తో పాటు పెనుగొండ సుభాన్, మునయ్య, దస్తగిరి, సుబ్బారెడ్డి, ఇమామ్, అలీపీరా, రమణ, పలు కుటుంబాలు టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీ పార్టీలో చేరారు. పట్టణంలోని రాజారెడ్డి కాలనీకి చెందిన నరేంద్రరెడ్డి, నరేష్‌కుమార్‌రెడ్డి, పలువురు టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీ తీర్థం పుచ్చుకున్నారు. దాదాపు 70 కుటుంబాలు టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలోకి చేరిన వారికి మాజీ శాసనమండలి డిప్యూటీ చైర్మన్ ఎస్‌వీ సతీష్‌కుమార్‌రెడ్డి, మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, బోనాల సుదర్శన్‌రెడ్డి, రాష్ట్ర సివిల్‌సప్లై డైరెక్టర్ హాల్ గంగాధరరెడ్డిలు కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన పథకాలకు ఆకర్షితులమై టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీలో చేరడం జరిగిందన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర దూదేకుల కార్పొరేషన్ చైర్మన్ రసూల్, జేసీఎస్ ఇన్‌చార్జి పార్నపల్లి కిషోర్, కౌన్సిలర్ లక్ష్మీప్రసన్న, కో ఆప్షన్ మెంబర్ దాసరి చంద్రమౌళి, వైఎస్సార్‌సీపీ నాయకులు కొమెర హరినాథ్, కడియాల లక్ష్మినారాయణ, గూడూరు గురుప్రసాద్, వలి, కొంగనపల్లె రవి, పద్మనాభరెడ్డి, బాబయ్య, చలపతి, విష్ణువర్ధన్, హేమాద్రి, తదితర వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యుత్ ప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలి


మాట్లాడుతున్న డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాసులు

పులివెందుల రూరల్ : వేసవికాలంలో విద్యుత్ ప్రమాదం జరుగకుండా అప్రమత్తంగా ఉండాలని డివిజన్ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ శ్రీనివాసులు తెలిపారు. జిల్లా విద్యుత్‌శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్ రమణ అధ్యక్షతన జేఎన్టీయూ కళాశాలలో డివిజన్ పరిధిలోని వేంపల్లె, చక్రాయపేట, వేముల, పులివెందుల, లింగాల, సింహాద్రిపురం, తొండూరు మండలాల్లోని క్షేత్రస్థాయి అధికారులు, సిబ్బందితో ఆయన సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఈ మధ్య కాలంలో వేంపల్లె మండలంలోని రామిరెడ్డిపల్లెలో జరిగిన ప్రమాద సంఘటన అందరిసీ బాధకు గురిచేసిందన్నారు. విద్యుత్ ప్రమాదాలు సంభవించకుండా అధిక ఎత్తులో జరిగే ఉత్సవ ఊరేగింపు గురించి ముందస్తు సమాచారం అధికారులు తెలుసుకోవాలన్నారు. విద్యుత్ ప్రమాదాల భారిన పడకుండా ప్రతి సమావేశంలో, ప్రతి టెలికాన్ఫరెన్స్‌లో అందరికీ పదేపదే సలహాలు, సూచనలు తెలియజేస్తున్నామన్నారు. అవసరమైన ప్రాంతాల్లో కొత్త ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. సమావేశంలో డిప్యూటీ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్లు శ్రీకాంత్, జై సుధాకర్‌రెడ్డి, గురుమోహన్‌రెడ్డి, ఏఈలు, అకౌంట్ అధికారులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న వలంటీర్ల రాజీనామాలు


పులివెందులలో రాజీనామా లేఖలను మున్సిపల్ కమిషనర్‌కు అందజేస్తున్న వలంటీర్లు

పులివెందుల టౌన్ : పట్టణంలోని వివిధ సచివాలయాలలో పనిచేస్తున్న 30 మంది వలంటీర్లు శనివారం రాజీనామా లేఖను మున్సిపల్ కమిషనర్ రమణారెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా వలంటీర్లు మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డిలు భారీ మెజార్టీతో గెలుపొందేందుకు మా వంతు కృషి చేస్తామన్నారు.

పెండ్లిమర్రి : మండల పరిధిలోని గంగనపల్లె గ్రామ సచివాలయం పరిధిలోని 17 మంది గ్రామ వలంటీర్లు శనివారం తమ విధులకు స్వచ్ఛందగా రాజీనామా చేస్తూ పత్రాలను ఎంపీడీవో జగన్‌మోహన్‌రెడ్డికి అందజేశారు.

వీరపునాయునిపల్లె : మండలంలోని అలిదెన సచివాలయ పరిధిలోని వంటీర్లు తమ రాజీనామా పత్రాలను శనివారం మండల అభివృద్ధి అధికారి పులి రామ్‌సింగ్‌కు అందజేశారు.

పాలిసెట్ నమూనా పరీక్షలు

జమ్మలమడుగు రూరల్ : పాలిసెట్ విద్యార్థులకు నమూనా పరీక్షను ఈనెల 24న ఉదయం 10 గంటలకు నుంచి 12 గంటల వరకు పట్టణంలోని పతంగే రామన్నరావు ప్రభుత్వ పాఠశాలలో పరీక్ష నిర్వహించనున్నట్లు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ కె.సురేంద్రనాథ్‌రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 22వ తేదీ సాయంత్రం 3 గంటలలోపు పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. పరీక్షలో ప్రథమ, ద్వితీయ, తృతీయ ర్యాంక్ సాధించిన విద్యార్థులకు రోటరీ క్లబ్ వారు రూ. 5వేలు, రూ.3వేలు, రూ.2 వేలు ఇస్తారన్నారు. వివరాలకు 9441104764, 9490584458 సంప్రదించాలన్నారు.

నేడు ఎన్నికల ప్రచారం

వల్లూరు : మండలంలోని అంబవరం, నల్లపురెడ్డిపల్లె గ్రామాల్లో ఆదివారం మధ్యాహ్నం 3 గంటల నుంచి వైఎస్ఆర్‌సీపీ ఎన్నికల ప్రచారం జరుగుతుందని ఆ పార్టీ మండల కన్వీనర్ అబ్బిరెడ్డి వీరారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఎమ్మెల్యే పీ రవీంద్రనాథరెడ్డి, ఏపీఎస్ ఆర్టీసీ రాష్ట్ర చైర్మన్ అబ్బిరెడ్డి మల్లికార్జునరెడ్డి, ప్రభుత్వ పరిశ్రమల సలహాదారులు రాజోలు వీరారెడ్డి ప్రచారం నిర్వహిస్తారన్నారు.

వికలాంగులకు పాదరక్షలు పంపిణీ

లింగాల : లింగాల పీహెచ్‌సీలో శనివారం లెప్రా ఇండియా అనే స్వచ్ఛంద సంస్థ ద్వారా అంగవైకల్యం కలిగిన కుష్టువ్యాధి గ్రస్తులకు పాదరక్షలు పంపిణీ చేశారు. పాదరక్షల కోసం సూక్ష్మకణ రబ్బరు పాదరక్షలు పంపిణీ చేయడం జరిగిందని పీహెచ్‌సీ డాక్టర్ కళ్యాణ్‌దినకర్ తెలిపారు.

ప్రతి పైసా లెక్కించండి



నోటీస్ బోర్డు పరిశీలిస్తున్న ఎక్స్‌పెండీచర్ అబ్జర్వర్ రమేష్ భారతి కేఎస్

కమలాపురం : ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు చేసే ఖర్చుపై నిఘా పెట్టి ప్రతి పైసాను లెక్కించాలని కడప పార్లమెంట్ ఎక్స్‌పెండీచర్ అబ్జర్వర్ రమేష్ భారతి కేఎస్ తెలిపారు. శనివారం కమలాపురం ఆర్‌ఓ కార్యాలయాన్ని ఆయన పరిశీలించారు. ఇప్పటి వరకు జరిగిన ఎన్నికల ప్రక్రియపై ఆర్‌ఓ గణేష్ కుమార్‌తో ఆరా తీశారు. ఎన్నికల నిర్వహణకు తీసుకున్న చర్యలు, చేసిన ఏర్పాట్ల గురించి ఆర్‌ఓ ఆయనకు పూర్తిగా వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు నామినేషన్లు వేసినప్పటి నుంచి పోలింగ్ ముగిసే వరకు ప్రతి పైసా లెక్కించాలన్నారు. సర్వేలెన్స్ టీం, ఫ్లెయింగ్ స్క్వాడ్ టీం నిఘా పెంచాలన్నారు. ఈసీ నిబంధనల మేరకు అభ్యర్థులు ఖర్చు చేసే విధంగా అవగాహన కల్పించాలన్నారు. ఈసీ నిర్ణయించిన రూ.40 లక్షల కంటే అధికంగా ఖర్చు చేస్తే అభ్యర్థిని డిస్ క్వాలిఫై చేస్తామని తెలియజేయాలన్నారు. నోడల్ అధికారి, డీఎస్పీ సుధాకర్ ఆయన వెంట ఉన్నారు.

ఎన్నికల నియమావళిని ఉల్లంఘిస్తే చర్యలు

కమలాపురం : ఎన్నికల నియమావళిని ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని నియోజకవర్గ నోడల్ అధికారి, స్పెషల్ బ్రాంచ్ డీఎస్పీ సుధాకర్ తెలిపారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. నామినేషన్లు వేసే అభ్యర్థులు ఎన్నికల నియమావళిని కచ్చితంగా పాటించాలన్నారు. నామినేషన్ వేసే అభ్యర్థితో సహా 5 మంది మాత్రమే రావాలన్నారు. అలాగే మూడు వాహనాలకే అనుమతి ఉంటుందని, ఇతర వాహనాలు గాని, గుంపులుగా ప్రజలు వచ్చిన వారిని 100 మీటర్ల లోపే ఆపేస్తామన్నారు. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3గంటలలోపు నామినేషన్లు స్వీకరిస్తారన్నారు. బాణా సంచా పేల్చడం తదితరవి చేయరాదన్నారు. ఈసీ విధించిన ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘిస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

మెను ప్రకారం భోజనం అందించాలి


విద్యార్థులతో ఉన్న జడ్జి ఎస్.భార్గవి

జమ్మలమడుగు రూరల్ : ప్రభుత్వం ఇస్తున్న మెను ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలని జమ్మలమడుగు జూనియర్ సివిల్ కోర్టు జడ్జి ఎస్. భార్గవి తెలిపారు. శనివారం పట్టణంలోని ముద్దనూరు రోడ్డులో ఉన్న బీసీ హాస్టల్‌లో చదువుతున్న విద్యార్థులకు అందిస్తున్న భోజనం గురించి సిబ్బందిని జడ్జి అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం హాస్టల్ విద్యార్థులకు మంచి పౌష్టికాహారంతో పాటు మంచి విద్యను అందిస్తున్నదని ఆమె తెలిపారు.

అన్ని ప్రాంతాల్లో తనిఖీలు


తనిఖీ కేంద్రాన్ని పరిశీలిస్తున్న తహసీల్దార్ సౌజన్యలక్ష్మీ, సీఐ వేణుగోపాల్

ఎర్రగుంట్ల : మండలంలోని అన్ని ప్రాంతాలలో తనిఖీ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తహసీల్దార్ సౌజన్యలక్ష్మీ తెలిపారు. శనివారం చిన్నదండ్లూరు గ్రామ పంచాయతీ పరిధిలోని గోపులాపురం క్రాస్ రోడ్డు వద్ద ఏర్పాటు చేసిన తనిఖీ కేంద్రాన్ని కొండాపురం సీఐ వేణుగోపాల్‌తో కలిసి ఆమె పరిశీలించారు. ఆమె మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా తనిఖీ కేంద్రాలలో తనిఖీలను ముమ్మరంగా చేపట్టినట్లు తెలిపారు.